Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శనివారం, 27 జూలై 2024

పేజీలు: 04

## సూర్య మేజర్ న్యూస్ ఎఫెక్ట్..

### విద్యార్థులకు అందుబాటులోకి బస్సులు.

**రాజంపేట, సూర్య మేజర్ న్యూస్, జూలై 26**

కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం లింగయ్యపల్లి స్టేజి వద్ద గ్రామంలోనీ విద్యార్థులు బుధవారం ఉదయం ధర్నా చేపట్టారు. ఆర్టీసీ బస్సులను ఆపి రోడ్డుపై బ్యాగులు అడ్డంగా పెట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ., రాజంపేట నుండి కొట్టలపల్లి లింగయ్య పల్లి, చిన్నమల్లారెడ్డి, సారంపల్లి విద్యార్థులకు బస్సులు లేకపోవడం వలన చాలా ఇబ్బంది పడవలసి వస్తుందని కావున పొద్దున 5 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ప్రత్యేక బస్సులు వేయాలని డిపో మేనేజర్ కు విన్నపించారు. ఈ విషయమే విద్యార్థుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడపాలని డిమాండ్ చేయడంతో, ఈ విషయాన్నీ సూర్య దినపత్రిక లో ప్రచురించడం జరిగింది. కామారెడ్డి డిఎం స్పందించి రోజు ఉదయం సాయంత్రం బస్సు వేస్తున్నందుకు డి.ఎం కు, **సూర్య దినపత్రిక** కు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.




## విద్యుత్ ఘాతానికి మహిళా మృతి.

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 26**



మాచారెడ్డి మండలంలోని మఠం రాళ్ల తండాకు చెందిన ప్రమీల తన వ్యవసాయ పొలానికి సద్ది గంప తీసుకొని వెళుతుండగా గొడుగుకు విద్యుత్ వైర్లు తగలడంతో ప్రమీల విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, జూలై 26**

కామారెడ్డి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో గల డబుల్ బెడ్ రూమ్ కాలనీని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న సమస్యలు, ఇంకా చేపట్టాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. కామారెడ్డి పట్టణంలో వార్డుల వారీగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మాస్ క్లీనింగ్ గురించి జిల్లా కలెక్టర్ కు చైర్మన్ వివరించారు. కామారెడ్డి మున్సిపాలిటీలో జోన్ 1, జోన్ 2 గా మాస్ క్లీనింగ్ పనులు చేపడుతున్నమన్నారు. గత ఆరు నెలలుగా డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న మురికి కాలువలను శుభ్రం చేయాలనీ కోరగా వెంటనే స్పందించినట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్న లబ్ధిదారుల సమస్యల పరిష్కారం చేస్తామని తెలిపారు., పారిశుద్ధ నిర్వాహనకు అత్యంత ప్రాధాన్యతిస్తున్నామని చైర్మన్ కలెక్టర్ కు వివరించారు. సిజనల్ వ్యాధుల దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత వార్డ్ కౌన్సిలర్ జహీరా బేగం యామిన్, తేజపు మానస ప్రసాద్, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, రవి గౌడ్, ఇల్లందుల లతా వేణు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులను మద్యం మత్తులో... చితకబాదిన అటెండర్.



**ఎల్లారెడ్డి, జులై 26, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల లో యూరినల్ బ్రేక్ సమయంలో విద్యార్థులను అటెండర్ విట్ఠల్ మద్యం మత్తులో.. అనుచిత వ్యాఖ్యలు చేస్తూ విద్యార్థులను కర్రతో చితకబాదారు. దీంతో గాయాల పాలైన విద్యార్థులు బోరున విలపించడంతో విషయం బయటకి తెలిసింది. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు మాట్లాడుతూ., ప్రతి రోజు అటెండర్ మద్యం తాగి వస్తాడని, కొన్ని సార్లు పాఠశాలలోనే మద్యం సేవిస్తాడాని అన్నారు. ప్రతిరోజు అటెండర్ పాఠశాలకు మద్యం తాగి వచ్చిన ఉపాధ్యాయులు అటెండర్ ను ఏమనకపోవడంతో ఈ రోజు తమపై ఆకారణంగా కర్ర తో ఇష్టం వచ్చినట్లు కొట్టాడని వాపోయారు. ఎనిమిది మంది విద్యార్థుల ను కొట్టడం వల్ల విద్యార్థులను అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఎల్లారెడ్డి పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పాఠశాలలోని అటెండర్ మద్యం మత్తులో విద్యార్థులను చితకబాదడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులపై చేయి చేసుకున్న అటెండర్ విట్టల్ పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు.

## మండల సమాఖ్య సమావేశం నిర్వహణ.

**బీర్కూర్, జూలై 26, సూర్య మేజర్ న్యూస్**

బీర్కూరు మండలం కేంద్రంలో శుక్రవారం రోజు ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా గేదెలు, పెరటి కోళ్లు పెంపకం, పౌల్ట్రీ యూనిట్ ఏర్పాటు గురించి వివరించడం జరిగింది. అలాగే సభ్యులు తీసుకున్నటువంటి బ్యాంకు లింకేజీ రుణాలు మరియు శ్రీనిధి రుణాలు 100% రికవరీ చేయాలని చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల వివోలు, సీసీలు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ తమ
## పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బిక్కనూర్, జూలై 26, సూర్య మేజర్ న్యూస్**



వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మండలంలోని ప్రజలందరూ తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మండల పంచాయతీ అధికారి రాజ్ కిరణ్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే సందర్భంగా మండలంలోని బస్వాపూర్, మల్లు పల్లి, ఇసన్నపల్లి, బిక్కనూర్ గ్రామాలలో పర్యటించి ఆరోగ్య సిబ్బంది చేపట్టిన ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మురికి కాల్వలను గ్రామపంచాయతీ సిబ్బందిచే శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు దయాకర్ రెడ్డి, మహేష్ గౌడ్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో
## సీఎంఆర్ చెక్కుల పంపిణీ.

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 26**



మాచారెడ్డి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండలానికి చెందిన బాధితులకు బాధిత కుటుంబీకులకు కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తా
### రాజ్ కిరణ్ రెడ్డి

**బిక్కనూర్, జూలై 26, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామాల పెద్దల సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని మండల పంచాయతీ అధికారి రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఎంపీఓను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తక్కల్ల నర్సారెడ్డి మాట్లాడుతూ మండలంలో పెండింగ్లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని, తమ వంతు సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రామేశ్వర్ పల్లి సింగిల్ విండోస్ సొసైటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, గ్రామాభివృద్ధి కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి ఉన్నారు.




## ముసురు వర్షాలకు కూలిన రెండు నివాస గృహాలు

- పరిశీలించిన గ్రామ పంచాయతీ అధికారి శ్రీనివాస్ గౌడ్ మరియు పంచాయతీ సిబ్బంది
- అప్పటికప్పుడే చర్యలు తీసుకున్న వైనం



**బిచ్కుంద, జూలై 26, సూర్య మేజర్ న్యూస్**

గత నాలుగు ఐదు రోజుల నుండి ఏకధాటిగా కురుస్తున్న మురుసు ముసురు వర్షాల ధాటికి బిచ్కుంద మండల కేంద్రంలోని ఆయా కాలనీలో రెండు నివాస గృహాలు కూలినట్లు అప్పటికప్పుడే స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా తక్షణ చర్యలు గ్రామ పంచాయతీ అధికారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నారు. ఈ చర్యల్లో భాగంగా అక్కడక్కడ ధ్వంసమైన ఇళ్లకు సంబంధించిన మట్టి ఇతర వ్యర్థాలు రోడ్డుపై పేరుకుపోవడంతో అప్పటికప్పుడే తొలగింపు తొలగింపు చర్యలను ముమ్మరం చేశారు. ఈ తొలగింపు చర్యల్లో పర్యవేక్షణ చర్యల్లో స్థానిక గ్రామపంచాయతీ కార్మికులు మరియు సిబ్బందితోపాటు స్థానిక ఇన్చార్జి ఎంపీడీవో గోపాల్ సైతం ఉన్నారు.

## మండల మహిళా సమైక్య సమావేశం లో
## కొత్త చట్టాలపై అవగాహన.
### ఆర్.టి.ఐ స్టేట్ డైరెక్టర్ ఎం ఏ సలీం.

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 26**

శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని గ్రామీణ మండల



మహిళా సమాఖ్య సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు కామారెడ్డి జిల్లా డి ఆర్ డి ఓ,పి డి శ్రీ చందర్ నాయక్ ఆదేశాల మేరకు, ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నూతన క్రిమినల్ చట్టాల గురించి సలీం వివరించారు. ఈ సందర్భంగా మహిళ న్యాయవాది షబానా బేగం మాట్లాడుతూ. మహిళ హక్కులు చట్టాల గురించి, వరకట్న చట్టం మొదలగు చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐబి డిపిఎం శ్రీ సుధాకర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే రాధ, కార్యదర్శిగోదావరి, కోశాధికారి మానస మరియు డి పి ఎం, బి ఎల్ రవీందర్, 18 గ్రామ సంఘాల అధ్యక్షులు, గ్రామీణ సమైక్య సంఘ పాలకవర్గం, న్యాయవాది ఈక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం
## చేసిన బిజెపి నాయకులు

### బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడంపై నిరసన చేసిన బిజెపి నాయకులు.



**ఎల్లారెడ్డి, జూలై 26, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కామారెడ్డి జిల్లాకు ఎలాంటి నిధులు కేటాయింపు చేయకపోవడం పట్ల ప్రభుత్వ తీరును ఎండగడుతూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ లో అమలుపై స్పష్టత ఇవ్వక పోవడం పట్ల ఎల్లారెడ్డి బీజేపీ శాఖ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ ఎదుట ప్రధాన రహదారి పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ., తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో కామారెడ్డి జిల్లాకి ఇచ్చేది గాడిద గుడ్డు అని, బడ్జెట్ లో కామారెడ్డి పేరు ప్రస్తావించక పోవడం విడ్డూరం అని వాపోయారు. జిల్లా నుండి గెలిచిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మదన్మోహన్రావు ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో 6 గ్యారంటీ ల అమలు పై స్పష్టత లేదని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డికి సాగు నీటి ని అదెంచేందుకు ప్రారంభించిన ప్రాణహిత చేవెళ్ల పథకానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు అని అన్నారు. గత ప్రభుత్వంలో నిర్మాణ దశలో ఉన్న బస్టాండ్, వంద పడకల ఆసుపత్రి, పెద్ద చెరువు కట్ట పై నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్ వాటిని సైతం పూర్తి చేయలేని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ లింగారవు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, మండల అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, పట్టణ అధ్యక్షులు సతీష్, బీజేపీ నాయకులు మర్రి బాలకిషన్, సత్యం, సాయిలు, యాదగిరి, గజానంద్, పండరి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి.

## మండల ఏవో

**రాజంపేట, సూర్య మేజర్ న్యూస్, జూలై 26**

రాజంపేట మండలంలోని కొత్తగా పట్టాదారు పాసు బుక్కు వచ్చిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని, మండల ప్రజలకు మండల వ్యవసాయ అధికారి సుప్రజ్యోతి తెలియజేశారు. రైతు మరణిస్తే



ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల బీమా పరిహారం ప్రభుత్వం ద్వారా సంబంధిత నామినీకి ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఒక్క గుంట నుంచి ఎన్ని ఎకరాలు ఉన్న రైతు అయినా ప్రమాదవశాత్తు కానీ, ఏ ఇతర కారణాల వల్ల మరణించిన రైతు కుటుంబాలు ఆగం కావద్దని వారిని ఆర్థికంగా అదుకునే ఉద్దేశంతో వారి సంక్షేమం కోసం లబ్ధి చేకూరుస్తూన్న రైతు భీమా పథకాన్ని యధావిధిగా కొనసాగించడం హర్షణియమన్నారు. కావునా రైతులు భీమా దరఖాస్తు ఫారం నింపి దానితో పాటు నూతనంగా వచ్చిన పట్టా పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, సంబంధిత గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయగలరని రాజంపేటలో రైతులకు రైతు వేదిక తెలియజేశారు. కార్యక్రమంలో రాజంపేట క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ఏ ఐ టి యు సి



**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 26**

కామారెడ్డి జిల్లాలో సివిల్ సప్లై లో పనిచేస్తున్న కార్మికుల పట్ల, వారికి ఇచ్చిన హామీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సివిల్ సప్లై అధికారి బిక్షపతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ నాయకులు బాలరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ., ఎగుమతి దిగుమతి రేట్లు గత ప్రభుత్వం హామీ ఇచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న పెంచ లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం మూడు సంవత్సరాలు అవుతున్న ఎగుమతి, దిగుమతి రేట్లు పెంచాలని, జిల్లాలో ఉన్నటువంటి ఏడు ఎమ్మెల్యే పాయింట్ గోదాములను సొంత నిర్మించాలని, కార్మికులకు కనీస వసతులు కల్పించాలని అదేవిధంగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమా కార్మికులను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని పెరిగిన ధరలు నిత్యవసర వస్తువులకు అనుగుణంగా రేట్లు పెంచాలని మహిళా స్లీపర్లకు వేతనాలు పెంచాలని మరణించిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. ఈనెల 31వ తేదీన ఇందిరాపార్క్ వద్ద భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ సభకు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ విషయమై 31వ తేదీన హైదరాబాద్ వెళ్లడం జరుగుతుందని దానికి అనుమతి ఇవ్వగలరని సివిల్ సప్లై అధికారులు కు వినతి పత్రం సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బాలరాజ్ సివిల్ సప్లై అమాలి సంఘం జిల్లా నాయకులు దశరథ్. శ్రీనివాస్. మహిపాల్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీక్లీ మార్కెట్ దుర్గమ్మ ఆలయం సందర్శించిన ఎమ్మెల్యే





**కామారెడ్డి, సూర్య మెజార్ న్యూస్, జూలై 26**

కామారెడ్డి పట్టణంలోని వీక్లీ మార్కెట్ ప్రాంతంలో ఉన్న దుర్గమ్మ ఆలయం ను, ఊరడమ్మ ఆలయమును పండుగ సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని, కామారెడ్డి పట్టణ ప్రజలను చల్లంగా చూసుకోవాలని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి అమ్మవారిని దర్శించుకుని సంఘ సభ్యులను కలిసి ఏమైనా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ., పురాతనమైన దేవాలయాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా సభ్యులతో అన్నారు. తన వంతుగా ఈ ఆలయాలకు అభివృద్ధికి చేయుత అందిస్తానన్నారు. ఆయన వెంట సుదర్శన్ సభ్యులతో పాటు బిజెపి నాయకులు నరేందర్ రెడ్డి, కాసాల రవీందర్, కాసర్ల శ్రీనివాస్,విపుల్ జైన్, పండ్ల ప్రవీణ్ , హనుమాన్ల సురేష్, గోవర్ధన్ ,రాజు, స%శీ%గి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు కరుస్తున్నాయి......

## కుక్కల బెడదనుండి,ప్రజలను, కాపాడాలని మున్సిపల్ కమిషనర్ కు,బిజెపి నాయకులు వినతి పత్రం

**ఎల్లారెడ్డి, జూలై 26, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి పట్టణంలో పలు విధుల్లో కుక్కలు అధికంగా పెరిగిపోవడంతో ప్రజలు బెంబేతున్నారు ప్రజలపై పడి కరుస్తున్నాయని, వాటి నుండి ప్రజలను కాపాడాలని, ఎల్లారెడ్డి,మండల బిజెపి నాయకులు,మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ, ఎల్లారెడ్డి పట్టణంలో గల్లిలలో కుక్కలు గుంపులుగా చేరి ప్రజలపై దాడి చేస్తున్నాయని, వాటినుండి కాపాడాలని ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ఎల్లారెడ్డి బిజెపి నాయకులు, మర్రి బాలకిషన్, మంగలి సతీష్, అగల్ దివిటీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# భీమ్‌గల్ తహసీల్దార్ బదిలీ..

**బాల్కొండ ప్రతినిధి, జూలై 26, సూర్య మేజర్ న్యూస్**



బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ మండల తహసీల్దార్ శ్రీలత ఏర్గట్ల మండలానికి బదిలయ్యారు.పార్లమెంట్ ఎన్నికల ముందు ఇక్కడికి వచ్చిన శ్రీలత సుమారు అరు నెలలు పని చేశారు. ఆమె స్థానంలో బాల్కొండ తహసీల్దార్ శ్రీధర్ ఇక్కడికి రానున్నారు. బదిలీ పై వెళ్తున్న శ్రీలతను పలువురు సన్మానించారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీఓ.

**ఎడపల్లి, జూలై 26, సూర్య మేజర్ న్యూస్**

బదిలీలో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎంపీ ఓ మనోహర్ శాస్త్రి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., తాను బాసర మండల ఎం పి ఓ విధులు నిర్వహిస్తూ బదిలీలో భాగంగా ఎడపల్లికి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రటరీలు ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో గల గ్రామాలలో పారిశుద్ధతపై దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఎంపీడీవో శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



